ఫేర్‌వెల్ టు మై ఫ్రెండ్

జంధ్యాల రుక్మిణీ రామకృష్ణ

లక్ష్మి ఇంక ఏడవకు నీకసలే నీరసంగా ఉంది'' అన్నాడు మధు.

"ఏమండీ నాకీ జన్మకు అమ్మా అని పిలిపించుకునే అదృష్టం లేదా? నేనేం పాపం చేశాను?''

''ఊరుకో లక్ష్మి ఇప్పుడు మనకేమి లోటని. నువ్విలా ఏడిస్తే నేను చూడలేను''

"నాకేం లోటులేదు బంగళా అంత ఇల్లుంది. కారుంది. నౌకర్లు, చాకర్లు అందరూ ఉన్నారు. కాని కాని. .. ఏమండీ ...''

''లక్ష్మి మరీ పసిపిల్లవవుతున్నావు నీకేమైనా పిచ్చిపట్టిందా. నా మాట కాస్త వినవూ, ఈ పాలు కాస్త తాగు.''

''నిజంగా నాకు పిచ్చెక్కక ఏమవుతుంది పాప పెరిగి పెద్దదై నన్ను అమ్మా అని పిలిస్తే ఎంత పొంగిపోయేదాన్నో. పాపకి బుల్లి బుల్లి గౌను తొడిగి మనిద్దరం కార్లో కూచుని పాప కబుర్లంటూ షికారెడుతుంటే ఎంత బాగుండేదండీ నా పాపేది లేదు. నా పాప లేదు. చక్కగా మీరు ఫేసు కెడుతుంటే పాప టా టా చెబితే ఎంత బాగుండేదండీ. ఏమండీ మాట్లాడరేం.''

''ఏం చెప్పను లక్ష్మి. నాకు మాత్రం బాధగా లేదూ ఒక్క దానికేనా ఆ మనసులన్నీ చెప్పు'' అన్నాడు మధు.

తను నిర్మలకు చేసిన అన్యాయం ఊర్కే పోతుందా! తన ఆలోచనలు ఏడేళ్ళ వెనక్కు వెళ్ళినై తను నిర్మలకు చేసిన అన్యాయమే ఈ నాడిలా అనుభవిస్తున్నాడు తనకు మనశ్శాంతిలేదు లక్ష్మి ఏమవుతుందో తెలియదు. లక్ష్మి ఆవేదన మరీ భరించ లేకుండా ఉన్నాడు తన కన్నీ వున్నై. కానీ ఏం లాభం? ఉద్యోగం, హోదా, పలుకుబడి, మంచి మేడ, కారు ఉన్నై. తను చేసిన అన్యాయం ఊర్కే తనను విడి వెడుతుందా. చదువుకున్న రోజులు, ఇద్దరు కనిన బంగారు కలలు, వూహించుకొన్న వూహాసౌధాలు, తిరిగిన షికార్లు అన్నీ సినిమా రీలులాగ కళ్ళముందు తిరిగినై. వప్పించాలని తలి తండ్రులను బ్రతిమాలటం. తన శాయ శక్తులా ప్రయత్నం చేశాడు ఆనాడు వాళ్ళను ఎదిరించి నిర్మలను తనదాన్ని చేసికొనే ధైర్యం లేకపోయింది. ఆనాడు తేలికగా మర్చిపోవచ్చు ననుకున్నాడు నిర్మల గూడ ఎవరినో చేసికొని తనని మర్చిపోతుందనుకున్నాడు.

నిర్మలకేం లోటులేదు. రత్నం లాంటిపిల్ల. చదువు/ సంస్కారం, అందం అన్నీ ఉన్నై. కానీ నిర్మల/ కొక్కటే లోటు. సామాన్య సంసారంలో పుట్టడమే దానికి కారణం. తమ తాహతుకి తగినంత కట్నం ఇచ్చుకోలేరు నిర్మల నాన్నగారు ఇన్ని మంచి గుణాలున్నా నిర్మల ఒక్క డబ్బులేని లోటు కారణంగా తనకు దూరమై పోయింది. తెలిసి తెలిసి చేతులతో చేసికొన్న సర్వ నాశనమే. తన బలహీనతే దానికి కారణం

తను ఒక్కగా నొక్క కొడుకు, తనొ కొక చెల్లెలు. ఇంతకీ చెల్లెలు, శాంత నిర్మల క్లాస్ మేట్సు. వాళ్ళిద్దరూ ఒకళ్ళని విడిచి ఒకళ్ళు ఉండేవాళ్ళుకారు. వారి స్నేహం మధ్యలో డబ్బు, హోదాలు తెర అడ్డు రాలేదు. నిర్మల శాంతా వాళ్ళింటి కొచ్చింది. శాంత వాళ్ళ అమ్మ కలిసి తెల్లవాళ మాట్నీకి 'సీతారామ కళ్యాణం' సినిమా కెళ్ళారు.

నిర్మల వస్తూనే శాంతా, ఓ శాంతా అంటూ చనువుగా వచ్చేసింది. ఎదురుగుండా తనసిచూసి సిగ్గుతో తల వంచుకుంది. అది తనెన్నటికీ మర్చిపోలేడు.

''ఏమండీ శాంతలేదా?''

"లేదండీ. మా అమ్మ, చెల్లాయి కలిసి సినిమా కెళ్ళారు, మాట్నీకి.''

ఎప్పుడు తను నిర్మలతో మాట్లాడలేదు నిర్మల గూడ శాంతతో కబుర్లుచెప్పి వెళ్ళిపోయేది లేకపోతే శాంత వాళ్ళమ్మతో కబుర్లు చెప్పేది అంతే.

''నాతో చెప్పలేదే. ఏ సినిమా కెళ్ళారేమిటి?''

''మీతో చెప్పకుండా మా చెల్లాయి సినిమాకి వెళ్ళకూడదన్నమాట! ఏ పని చేసినా మీ రిద్దరూ చెప్పుకుంటారండీ! అని తను కొంటెగా మాట్లాడిన దానికి నిర్మల సమాధానం ఇవ్వలేదు

''ఇంతకీ మర్చిపోయాను. సీతా రామ కల్యాణానికి వెళ్ళారు'' అన్నాడు మధు.

''వచ్చాక నేను వచ్చి వెళ్ళానని చెప్పండి'' అంటూ నిర్మల వెళ్ళిపోబోయింది

''వచ్చే టైమయింది కాసేపు కూర్చోండి అంటూ ఇంతకీ మా శాంతకి బాగా మార్కులొస్తాయా, మీకా. మీ రిద్దరిలో ఎవరు బాగా చదువుతారూ'' అంటూ సంభాషణ కుపక్రమించాడు మధు.

''మీ చెల్లాయినే అడిగి తెల్సుకోండి ఎప్పుడూ చెప్పలేదా మా మార్కులు, మా చదువు సంగతి'' అని చాల నిదానంగా నిండుగా మాట్లాడింది నిర్మల. ఇంతలో శాంత, వాళ్ళమ్మా రిక్షా దిగారు.

''నిమ్మీ ఎంత సేపటినుంచీ కూర్చొన్నావ్. నోట్సు రాసుకుందామన్న మాట మర్చిపోయాను. అమ్మ సినిమాకి తోడు రమ్మంటే వెళ్ళాను. నీతో చెప్పి వెడదామనుకున్నాను. తొందరలో మర్చిపోయాను. ఏమనుకోవుకదూ'' అంటూ చెయ్యి పట్టుకొని మేడమీదికి తీసికెళ్ళింది శాంత. ఇది తనకు నిర్మలతో మొదటి పరిచయం.

నిర్మలతో మాట్లాడటానికి తనకేమి అభ్యంతరంలేదు. తరచూ చెల్లెలికోసం వస్తుంది ఎవ్వరూ ఏమనుకొనేవాళ్ళుకాదు. నెమ్మదిగా వాళ్ళిద్దరకూ తెలియని ప్రాబ్లెమ్సు సాల్వ్‌చేసి పెట్టేవాడు. అర్థం కాని పాఠాలు చెప్పేవాడు. ఈరకంగా నిర్మలతో చనువు ఎక్కువైంది.

నిర్మల మనసులో ఎటువంటి ఉద్దేశ్యమూ లేదు. తనకి తెలుసు. శాంత నిర్మల సంగతులు చెబుతుంటే ఎంత కుతూహలంగా వినేవాడో ఏమిటో ఇంకా వినాలని, ఏమిటో తెల్సికోవాలని అన్పించేది.

అప్పుడప్పుడు శాంత ఇంట్లో లేనప్పుడు తనూ నిర్మల గూడ మాట్లాడుకుంటూ ఉండేవాళ్ళు.

ఓనాడు తను ధైర్యం చేసికొని తనకు నిర్మల మీద ఉన్న అభిప్రాయాన్ని చెప్పాలనుకున్నాడు. నిర్మల ఏమనుకుంటుందో. చెప్పగానే ఎలా ఉక్కిరి బిక్కిరి అవుతుందో, అసలు అంగీకరిస్తుందో లేదో. ఎన్నో ఆలోచించుకున్నాడు. [illegible] మొదలు పెట్టాడు

''ఏమండీ మీ కింకా చదువుకోవాలని ఉందా?''

''అవకాశాన్నిబట్టి అదృష్టాన్నిబట్టి చూడాలండీ!''

''మీ అదృష్టానికేం. మీకేం లోపమని?''

''.. ....''

''ఏం మాట్లాడరూ, ఏమండీ భగవంతుడు ప్రత్యక్షమై మీకేం కావాలో కోరుకోమని అడిగితే ఏమని కోరుకుంటారు?''

''దేశంలోవున్న మొగ పిల్లలంతా, చక్కగా బుద్ధి కలిగి ప్రవర్తించాలని కోరుకుంటానండీ!''

''అయితే దేశంలోవున్న మొగపిల్ల లెవ్వరికీ బుద్ధి లేదన్నమాట!''

''అని నే నన్నానా!'' అంటూ ఫక్కుమని నవ్వేసింది.

ఎంత చక్కగా ఉంది. నిర్మల అలా నవ్వుతుంటే ఎంత ధైర్యంగా నిండుగా మాట్లాడగలదు. ఆ నిర్మల తన సొంతమైతే అని వూహించుకున్నాడు.

''ఏమండీ ఎన్నాళ్ళనుంచో మిమ్మల్ని ఓ విషయం అడగాలనుకుంటున్నాను. ఇవాల్టికి నా కీ అవకాశం కల్గింది నాకు మీ మీద చాల గౌరవాభిమానాలున్నై. మీరు మా శాంతికి వదినగారు కావాలని కోరుకుంటున్నాను'' మొదట్లో నిర్మలకి అర్థంకాలా. ఏమిటి తన అభిప్రాయం. శాంతికి వదినగారు. అంటే .....అంటే .తన భార్య కావాలని కోరిక. సామాన్య కుటుంబంలో పుట్టిన నిర్మల చాల వివేకవంతురాలు. దూరదృష్టి కలది.

''మధుగారూ సరిగా ఆలోచించి మాట్లాడుతున్నారనుకుంటాను మీ అంతస్తెక్కడ, మా అంత స్తెక్కడ. మన మధ్య చాల తెరలున్నై. అవి తప్పించటం సంఘంలో ఎవరి తరమూకాదు. మన స్నేహం ఇంతవరకూ వస్తుందని నేనూహించ లేదండీ.''

''మన స్నేహానికి డబ్బు, హోదాలు దయచేసి ఆలోచించకండి. నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. మిమ్మల్ని నా దాన్నిగా చేసికోవాలని కోరుకుంటున్నాను. నే నంతట నేను కోరుకున్నప్పుడు అభ్యంతర మేమిటి''

''మన పెద్దలు''

''నెమ్మదిగా వప్పించటానికి ప్రయత్నం చేస్తాను''

''నేను పెళ్ళి గురించి ఆలోచించుకోవటం లేదు. నేను ఎమ్మెస్సీ ప్యాసయ్యి మంచి ఉద్యోగం చేసి నా చెల్లెళ్ళని తమ్ముళ్ళని వృద్ధిలోకి తీసికురావాలని కోరికగా ఉంది. కాని అనుకోని మన పరిచయం, స్నేహం నాకు చాల ఆశ్చర్యంగా ఉంది. కానీ స్త్రీ జీవితంలో వివాహం ముఖ్యమైన విషయం. తప్పకుండా ఓనాటికైనా పెళ్ళి చేసికోవాలి. నాకు హోదాలమీద మోజులేదు అంతస్తునిబట్టి వివాహాలు జరిగితే సుఖంగా ఉంటుందనుకుంటాను.''

''మాటి మాటికి అంతస్తు అంతస్తు అని నన్ను బాధ పెట్టద్దు, నిర్మలా!''

''నాకు మీరంటే చాల గౌరవం ఉంది'' అన్నది నిర్మల.

పాడనా బడబాగ్ని కీల!

శ్రీ వి. సి. మౌళి

తెగదన్ని నిస్పృహా
నిగళాల నీ రేయి
పొగలు సెగలై గుండె
రగిలిమండే పాట

పాడనా తీవ లతికించి,
ఎన్నడో
పాడైన ఈ హృద్విపంచి.

మెరపు కొరడాలతో
మేఘాశ్వములదల్చి,
లయ ఝుం ఝుపై భావ
రథచక్ర మెక్కించి

సాగింపనా మింటి దారి,
జగమెల్ల
మ్రోగింపనా వజ్రభేరి.

తుత్తుమురుగా పర్వ
తోత్తుంగ శిఖరాలు,
పెల్లగిలి ఈ మిట్ట
పల్లాలు చదునుగా

త్రొక్కింపనా చక్రనేమి
పాటి
దుక్కిగా ఈ వక్రభూమి,

కలిగి సుప్త వ్యథా-
గాథాంబుధులు పొంగి
పోటెత్తి నా నోట
పాటగా దూసేను

పాడనా బడబాగ్ని కీల,
సుడులెత్తి
ప్రజ్వరిల దిగ్దిగంతాల.

ఫేర్ వెల్ టు....

అలా ఇద్దరూ స్నేహంలో అంతస్తుల మాట మర్చిపోయారు.

తనకు తెలియకుండానే నిర్మల గూడ మారి పోయింది.

ఓనాడు మధు తండ్రి "మధూ నీతో ఓముఖ్యమైన విషయం మాట్లాడాలనుకుంటు న్నాను" అన్నారు.

"ఏమిటి నాన్నగారూ?"

"అదే నీ పెళ్ళి విషయం."

"నా పెళ్ళికేమి తొందర నాన్నగారూ. ముందు శాంత పెళ్ళిచేసి . . ."

"ఇద్దరి పెళ్ళిళ్ళు ఒకసారిగా చేద్దామని మే మనుకుంటున్నాం. మనకుతగ్గ సంబంధాలు సిద్ధంగా ఉన్నై."

"నాన్నగారూ నా పెళ్ళి నా ఇష్టం లేకుండానే సంబంధాలు చూశారన్నమాట."

"నీ ఇష్టం లేకుండా ఏమిట్రా. నువ్వు వెళ్ళి పిల్లను చూసుకురా. కట్నం కానుకలు మేం చూసు కుంటాము."

"ఏం ఓ మేడ కట్టి మిస్తున్నారా. నాకు కట్నం వద్దు. కానుకలూ వద్దు. నేను కట్నం తీసికోవ టానికి ఇష్టపడను. అయినా నా పెళ్ళి ఇప్పుడు తొందరేముంది."

"తొందరేముంది. అంటేఏమిట్రా. ఏమన్నా ప్రేమ వ్యవహారమున్నదేమిటి కట్నంకానుకలు వద్దంటున్నావ్."

"........ .... "

"ఏం మాట్లాడవేం. నాదగ్గర యివన్నీ సాగవ్. నేను చెప్పిన పిల్లను పెళ్ళి చేసికోవాల్సిందే" చిన్నప్పటినుంచి తనకు తండ్రి సంగతి తెలుసు. చాల పట్టుదల గల మనిషి. కానీ ఎలాఅయినా వప్పించాలను కొన్నాడు.

"నిర్మలనుచేసికోవాలనుకుంటున్నానునాన్నగారూ."

"ఏమన్నావ్. నిర్మలనా. ఆరంగనాథం కూతురినా. తినటానికి తిండి, ఉండటానికి యిల్లులేని ఆరంగనాథం కూతురినా"

"అవేం మాటలునాన్నగారూ. తిండిలేకపోవట మేమిటి. ఇంటినిండా నలుగురు పిల్లలున్నారని అంతతేలికగా మాట్లాడతారా?"

"అయితే వాలదాక వచ్చిందన్నమాట. ఇది ఎంతమాత్రం జరగటానికి వీల్లేదు. నేను లేనను కున్నావా. తండ్రిలేని కొడుకులాగ స్వతంత్రించి దిక్కులేని పిల్లని నాయింటి కోడలుగా తెస్తావా! వీల్లేదు ఎంతమాత్రం వీల్లేదు. నా కంఠంలో ప్రాణం వుండగా జరగటానికి వీల్లేదు"

తనతల్లి పెత్తనం యింట్లో ఏమిలేదని మధుకి తెలుసు. కానీ ఆశ. తల్లి ద్వారా రెకమెండేషన్ చేయించాడు.

"ఇదిగో చూడు తల్లి కొడుకు ఏకమైనా నన్నేం చెయ్యలేరు నామాట ప్రకారంజరక్క పోతే మీయిద్దరికీ నా యింట్లో స్థానం లేదు."

"నాన్నగారు చెప్పిన పిల్లనే చేసికోరా. ఏ పిల్ల అయితే ఏమిరా నాయనా" అంటూ బతిమా లింది తల్లి.

"అమ్మా నేను నిర్మలని మర్చిపోలేను"

"నువ్వు ఒక్కగా నొక్క కొడుకువి. ఆయన మాట వినరా." తల్లి బలవంతం.

తండ్రిలో మార్పేంలేదు. "నీ తల్లి, తండ్రి నీకు లేరనుకొని నీ ఇష్టం వచ్చినట్లు చేసికో. ఒక్క సారి పెళ్ళి పారేస్తే నీ కష్టం ఉండదు. అంతేగాని మేము బ్రతికి ఉండగా మన వంశ మర్యాదలకి, హోదాకి తగ్గటానికి వీల్లేదు" అన్నా రాయన.

ఇంట్లో ఇటువంటి పరిస్థితిలో మధులో ధైర్యం తగ్గిపోతోంది. తను నిర్మల మొహం ఎలా చూడటం. తనంతట తను ఆశ కల్పించి, తను ఊహలు పెంచి పెద్దవిచేసి తుంచేస్తున్నాడు. చేసికోకపోతే నిర్మల ఏమైపోతుందో. అసలు ఏ రకంగా చెప్పను. నిర్మలా నిన్ను పెళ్ళి చేసికోలేను అని చెప్పాలా. ఎలా ఈ నోటితో చెప్పగలను. నాన్నగారి మనస్సు ఏ రకం గానూ మారదు. తనలా దిగులుగావుంటే తనను ప్రాణంగా చూసుకొనే చెల్లెలు భోజనమే చెయ్యదు. ఈ రకంగా ఉంది ఇంటి పరిస్థితి. తనేం చెయ్యాలి. నిర్మలకు ఉన్న సంగతంతా చెప్పాలి. ఆ దేవతే క్షమిస్తుంది. అంతకంటే తనేం చెయ్యలేడు.

నెమ్మదిగా ఓరోజు సాయంత్రం నిర్మలా వాళ్ళింటి కెళ్ళాడు. ఆకాశమంతా మేఘాలతో నిండి ఉంది. దగ్గరేకదా వర్షంలో తడిసిపోమని బయలుదేరాడు. వెళ్ళగానే నిర్మల ఎప్పటి తన చిరునవ్వుతో పలకరించింది.

"మధుగారూ రండి లోపలికి. ఏమి టిపాళ ఇలా వచ్చారు. మా శాంత ఏమి నన్ను పిల్చుకు రమ్మనలేదుకదా!" అంటూ కుర్చీ చూపించింది. ఇద్దరూ గదిలో కూర్చున్నారు. తలుపు దగ్గరగా వేసి ఉంది.

"ఏమిటలా ఉన్నారు. వంట్లో ఆరోగ్యంగా ఉండటం లేదా?"

"మీతో ఎలా చెప్పాలో నాకు నోరు రావటం లేదు. నన్ను క్షమించగలరా? మీకు నేను తీరని ద్రోహం చేశాను. మీ కన్యాయం చేస్తున్నాను" అంటూ తన ఇంట్లో పరిస్థితినంతా ఒక్కటీ ఒదలకుండా చెప్పాడు.

"ఇప్పుడు నా కర్తవ్య మేమిటి. మనిద్దరం ఎక్కడికన్నావెళ్ళిపోదామా.మీరు అంగీకరించేట్టయితే."

"వద్దు మధూ వద్దు. నాకోసం మీవారందరికీ దూరం కావద్దు. సంఘంలో ఫలానా నిర్మల లేచి పోయింది అన్నమాట నేను పడలేను. నా చెల్లెళ్ళు, తమ్ముళ్ళ భవిష్యత్తు ఏమవుతుంది. వారికి ఒక్కరికీ పెళ్ళిళ్ళుకావు. ఈ దిగులుతో మా తలి తండ్రులు తలెత్తుకు తిరగలేరు. నా ఒక్కదాని మూలంగా మా కుటుంబానికీ, స్త్రీ జాతికి మచ్చ తేలేను. నేను సంతోషంగా మీ పెళ్ళికి వస్తాను. ఎలా రాసిపెట్టిఉంటే అలా జరుగుతుంది. నా జీవి తంలో అదృష్ట మింతే అనుకుంటాను" అని నిర్మల గంభీరంగా ఆనాడు చెప్పిన మాటలు జీవితంలో మరుపురానివి.

తరువాత లక్ష్మితో తన ఇష్టం ఏమాత్రం లేకుండా సర్వ లాంఛనాలతో పెళ్ళి జరిగింది. తన పెళ్ళితోపాటు తన చెల్లెలు, శాంత వివా హమూ అయింది. బియస్సీ ప్యాసవగానే శాంత చదువు ఆపించి నాన్నగారు పెళ్ళి చేశారు నాన్న గారి కోరిక తీరింది. నిర్మల ఎలాగో యూనివర్శిటీ కెళ్ళి ఎమ్మెస్సీ ఫస్టు క్లాసులో ప్యాసయింది. నిర్మల మొహములో నవ్వు మాయలేదు. శాంత, నిర్మల స్నేహంలో మార్పేమీలేదు. ఏమి జరగ

నెట్నగానే విందుగావున్న నిర్మలను చూసి మధు ఆశ్చర్యపోయాడు. వారి స్నేహం తొందరలోనే మర్చిపోయిందని సంతోషపడ్డాడు. నిర్మల తన పెళ్ళికివచ్చి టాగూర్ రచించిన "ఫేర్ వెల్ టు మై ఫ్రెండు" ప్రెజెంటు చేసింది. తను తేలికగా మర్చిపోగల ననుకున్నాడు. తలి తండ్రులను ఎదిరించి తనిష్ట మొచ్చినట్లు చేసికొంటే ఏం అను కున్నాడుగాని ఆ ఆలోచనను అమలులోకి పెట్టలేక పోయాడు.

లెక్చరరుగాచేరి ఉద్యోగం చేస్తున్న నిర్మల చెల్లెలి వివాహమయింది. ఈ వార్త విని మధు కుమిలిపోయాడు. నిర్మల ఇంక పెళ్ళి చేసికోదా దగ్గరుండి తన చెల్లెలి వివాహం జరిపిస్తోంది. ఏమిటి తనని మర్చిపోలేదా? అంత సంతోషంగా ఎలా ఉండ గలుగుతోంది? ఇలా అనేక విధాలు ఆలోచించాడు.

శాంత పురిటికి పుట్టింటి కొచ్చింది స్నేహితు లిద్దరూ మాట్లాడుకుంటున్నారు. తను అక్కడికి వెడితే నిర్మల వెళ్ళిపోతుందని పక్క గదిలో కుర్చీలో కూచుని వారి సంభాషణ వింటున్నాడు మధు.

"శాంతా మీ అత్తవారింట్లో అంతా కులాసానా. మీవారేమంటున్నారు? బాబు కావాలన్నారా, పాప కావాలన్నారా" ఇలా సరదాగా మాట్లాడుతున్న నిర్మల మాటలకి ఆశ్చర్యపోయాడు మధు.

"అయితే నిమ్మి, నీ స్నేహితురాల్ని. మన మధ్య ఏ దాపరికాలూ లేవు. నీ జీవితం గురించి నీకు జరిగిన అన్యాయాన్ని గురించి నేను ఎంత ఏడ్చాను నిమ్మి. ఏమిటి నువ్వు ఇంకా పెళ్ళి చేసి కోవా?"

ఈ సంభాషణతో మధులో కుతూహలం ఎక్కు వయింది.

"శాంతా నేను ఆ ఆలోచనే మానేశాను. జీవి తంలో హృదయస్పందన ఒకసారి జరుగుతుంది. ఆ మనసుని వేరొకరిపైపు తిప్పుకోవటం అసాధ్యం. నా జీవితమంతా మా చెల్లెళ్ళని, తమ్ముళ్లని పెద్దవారినిచేసి వారి అభివృద్ధికోసం గడిపేస్తాను. వాళ్ళందరూ నా పిల్లలుకారా? ప్రాణంవంటి స్నేహితురాలివి నువ్వున్నావ్. అంతకంటె నాకేం కావాలి? శాంతా ఈ జీవితం ఇలా వెళ్ళిపోనీ అంత కంటె నేనేమి కోరుకోను."

"ఎంత కష్టపెట్టాను నిమ్మి నీ మనస్సుని క్షమించవ్. ఇంకెప్పుడూ ఈ సంగతి ఎత్తను"

మధు అచేతనుడయ్యాడు. అంత సంతోషంగా వున్న నిర్మల మనస్సులో సంగతి ఇదన్నమాట ఆమె మానవమాత్రురాలు కాదు. తానా నాడు తన సంగతి చెబితే ఇష్టం వచ్చినట్లు తిడుతుం దనుకున్నాడు. కానీ ఒక్కమాట అనలేదు. నిర్మల జీవితాంతం అవివాహితంగానే గడుపుతుందనుకో లేదు తను. ఇలా ఆలోచిస్తున్న మధు కళ్ళవెంట నీళ్ళు రాలి లక్ష్మి చేతిమీద పడినై.

తన సంగతంతా లక్ష్మితో చెప్పాలనుకున్నాడు ఛీ తనని బలహీనుడని లక్ష్మి అనుకుంటుంది. చెప్పి బాధ పెట్టటం, చెప్పి లేనిపోని గొడవలు తెచ్చు కోవటమవుతుంది. ఏమి తెలియని లక్ష్మినైనా హాయిగా ఉండనీయటం తన కర్తవ్య మనుకొన్నాడు.

నిర్మలకు చేసిన అన్యాయానికి ప్రతిఫలంగా తను అనుభవించాలి. తనకీ జీవితానికి పిల్లలులేరు. తన భార్యకుతనకూ మనశ్శాంతి లేదు. అంతే. ★